ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 4-07-2026 పేజీలు : 16

# నీలి ప్లాస్టిక్ కవర్లకు గుడ్‌బై చెప్పాలి

- అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కమిటీ పిలుపు
- మోతీనగర్ పూల మార్కెట్‌లో అవగాహన కార్యక్రమం
- వినియోగదారులకు ఉచితంగా జూట్ బ్యాగుల పంపిణీ

2 పేజీలో...

# పార్కింగ్ లేక రోడ్డే ఆధారం..!

## ప్రైవేట్ మాంటెస్సోరి స్కూల్ వద్ద ట్రాఫిక్ సమస్యలు

### -ఎదురుగా సహకార సంఘానికి ఇబ్బందులు?



టేకులపల్లి, జులై 03(విజన్ ఆంధ్ర) : టేకులపల్లి మండలంలోని ఓ ప్రైవేట్ మాంటెస్సోరి స్కూల్ వద్ద పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో స్కూల్ ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారి రద్దీగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను దింపడానికి, తీసుకెళ్లడానికి వచ్చే తల్లిదండ్రులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయాల్సి వస్తోందని చెబుతున్నారు.స్కూల్‌కు ఎదురుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఉండటంతో రైతులు, వినియోగదారులు రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. అయితే స్కూల్ సమయాల్లో వాహనాల రద్దీ పెరగడం వల్ల సహకార సంఘానికి వచ్చే ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో ఒకవైపు వాహనాలు నిలిపివేయడం, మరోవైపు విద్యార్థులు రోడ్డుపైనే నడవడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఒకేసారి ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని చెబుతున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, విద్యాసంస్థలకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్, రాకపోకల సౌకర్యం, విద్యార్థుల భద్రత వంటి అంశాలు కూడా పరిశీలించాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిపై సంబంధిత శాఖలు స్థల పరిశీలన నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు స్కూల్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలం ఉందా? విద్యార్థుల భద్రతకు అనుగుణంగా ట్రాఫిక్ నిర్వహణ జరుగుతోందా? సంబంధిత అధికారులు ఎప్పుడైనా తనిఖీలు నిర్వహించారా? సహకార సంఘానికి వచ్చే రైతుల రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటారా?

ముఖ్యమంత్రి పర్యటనకు

# కట్టుదిట్టమైన భద్రత



- ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్
- సీఎం పర్యటనకు 490 మందికి పైగా పోలీసులతో పటిష్ట బందోబస్తు
- విధుల్లో అప్రమత్తత, క్రమశిక్షణ తప్పనిసరి
- ట్రాఫిక్, పార్కింగ్, రోప్, బీడీ టీంలతో పూర్తి స్థాయి సమన్వయం

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూలై 03 శుక్రవారం : నాగర్ కర్నూల్ జిల్లాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ (ఐపీఎస్ ) తెలిపారు.

14 పేజీలో...

## రేపు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

ప్రజా ప్రతినిధిగా తన ప్రస్థానం ప్రారంభించి రేపటితో 20 ఏళ్లు..

ఈ నేపథ్యంలో జడ్పీటీసీగా రాజకీయ జన్మనిచ్చిన మిడ్జిల్ లో కృతజ్ఞత సభ మధ్యాహ్నం 12.30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేటకు చేరుకోనున్న సీఎం ఊరుకొండ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకోనున్న ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం .మధ్యాహ్నం 1 గంటలకు ఆలయ ఆవరణలో ఆత్మీయులు, ఆనాటి పెద్దలతో లంచ్, మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి. మధ్యాహ్నం 2.30 గంటలకు ఊరుకొండపేట నుంచి రోడ్డు మార్గంలో మిడ్జిల్ కు బయలుదేరనున్న సీఎం మధ్యాహ్నం 2.45 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రానికి చేరుకోనున్న ముఖ్యమంత్రి మిడ్జిల్ లోని వెల్జాల క్రాస్ రోడ్డు వద్ద బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్, మాజీ ఎమ్మెల్యే ద్యాప గోపాల్ రెడ్డి ( గుడిగానిపల్లి గోపాల్ రెడ్డి) విగ్రహాలను ఆవిష్కరించనున్న సీఎం

మధ్యాహ్నం 3 గంటలకు మిడ్జిల్ బహిరంగసభా ప్రాంగణానికి చేరుకోనున్న సీఎం , మిడ్జిల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి , అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్న సీఎం

# బురద, నిల్వ నీటితో దుర్వాసన

ప్రజల ఆందోళన- దుర్వాసన వస్తోంది...

పలుమార్లు చెప్పినా స్పందన లేదు అని స్థానికుల ఆవేదన

2 పేజీలో...

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ.డికె. అరుణమ్మ



14 పేజీలో...

# ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమమే లక్షంగా కృషి చేస్తుంది

- ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందని
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది

5 పేజీలో...

## కొండగట్టు అంజన్న క్షేత్రంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక పూజలు



మల్యాల, జూలై 03 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ (ఐపీఎస్) కుటుంబ సమేతంగా శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎస్పీ దంపతులకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు.?ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో స్థానాచార్యులు కపిందర్ ఎస్పీ కుటుంబానికి వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి స్వామివారి శేష వస్త్రాలను అందజేసి, తీర్థప్రసాదాలతో ఎస్పీని ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్లు సునీల్, చంద్రశేఖర్, మాల్యాల సీఐ, ఎస్సైలతో పాటు ఆలయ సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**- లేకపోతే డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**సోతుకు ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

భూపాలపల్లి జిల్లా జులై 03 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.

జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క పాఠశాలపైనా కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమన్నారు. మరికొన్ని పాఠశాలలు ప్రత్యేక బుక్‌స్టాల్ అనుమతులు పొందిన పేరుతో పాఠశాల పేరు ముద్రించిన పుస్తకాలను విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు.

అదేవిధంగా, అర్హతలు లేని వ్యక్తులతో విద్యాబోధన కొనసాగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కూడా జిల్లా విద్యాశాఖ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ విద్యా చట్టాలు, నిబంధనలు సామాన్య ప్రజలకు మాత్రమేనా? ప్రైవేట్ పాఠశాలలకు వర్తించవా? అని ప్రశ్నించారు.

జిల్లాలో విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వెంటనే జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న అన్ని ప్రైవేట్



పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం (డీఈఓ ఆఫీస్) ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# నీలి ప్లాస్టిక్ కవర్లకు గుడ్‌బై చెప్పాలి

**-అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కమిటీ పిలుపు**

**- మోతీనగర్ పూల మార్కెట్‌లో అవగాహన కార్యక్రమం**

**- వినియోగదారులకు ఉచితంగా జూట్ బ్యాగుల పంపిణీ**



కుత్బుల్లాపూర్, మే 3 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోతీనగర్‌లోని సికింద్రాబాద్ టెంపుల్ చౌరస్తా పూల మార్కెట్‌లో పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల వ్యాపారులు, ముఖ్యంగా మహిళా వ్యాపారులను ఉద్దేశించి నీలి ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. పర్యావరణానికి హాని కలిగించే నాసిరకం ప్లాస్టిక్ కవర్ల వినియోగం ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంటూ, వాటి స్థానంలో జూట్, క్లాత్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. ప్రతి కుటుంబం ఇంటి నుంచే క్లాత్ లేదా జూట్ బ్యాగులను తీసుకువచ్చి వినియోగించడం అలవాటు చేసుకుంటే ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా మార్కెట్‌కు వచ్చిన వినియోగదారులకు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయంగా ఉచితంగా జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, హేమావతి నగర్ మాజీ అధ్యక్షుడు లయన్ రవి గౌడ్, మైత్రి వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, స్థానిక పూల వ్యాపారులు, మహిళలు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా తాండూరు పట్టణ అభివృద్ధి.

**--తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి.**




తాండూరు, జులై 3 (విజన్ ఆంధ్ర) పార్టీలకతీతంగా తాండూరు పట్టణ అభివృద్ధిని చేస్తున్నట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యులందరికీ పలు సూచనలు చేశారు.తాండూరు పట్టణ అభివృద్ధి మన అందరి బాధ్యతని అన్నారు. ప్రజలకు మంచి చేయడమే మన ఏజెండాగా పెట్టుకొని పని చేయాలని మనందరి కృషితో పాటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు రావాలని నా అభిప్రాయం కౌన్సిల్ లో ప్రతిపక్షం ఒ స్వపక్షం రెండు ఉండాలి. ఈ రెండు కూడా ప్రజల పక్షంగా పని చేయాలి ఒ తప్పు ఏ ఒక్క వ్యక్తికీ కూడా వ్యక్తిగత మేలు జరిగే విధంగా పని చేయరాదని నా ఉద్దేశ్యం అన్నారు. ఎన్నికల వరకే పార్టీ పరమైన పట్టింపులు ఉంటాయి. ప్రజలు మనకు అభివృద్ధి చేయడానికి అవకాశం ఇచ్చారు. వ్యక్తిగత కక్షసాధింపు రాజకీయాలతో ప్రజలకు సంతృప్తి కలగదని ప్రజల నుంచి వచ్చిన సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ సమన్వయంతో పని చేస్తేనే పట్టణ అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. తాండూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. తాండూరును మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి పని చేద్దామని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి కౌన్సిలర్, కో-ఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ జాబితాలో ఉండేలా కృషి చేయాలని కోరారు.

ప్రజల అవగాహన పెంచుతూ ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దిశగా ప్రతి కౌన్సిలర్ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ రాకేశ్ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బురద, నిల్వ నీటితో దుర్వాసన...

**ప్రజల ఆందోళన**

**దుర్వాసన వస్తోంది...**

**పలుమార్లు చెప్పినా స్పందన లేదు అని స్థానికుల ఆవేదన**



టేకులపల్లి జులై 03 (విజన్ ఆంధ్ర) : టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ పరిధిలోని అంతర్గత రహదారిపై వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో బురద పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఆ మార్గంలో నడవడం, వాహనాల్లో ప్రయాణించడం ఇబ్బందికరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఈ సమస్యపై గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. నిల్వ నీటి కారణంగా దోమలు పెరిగి, ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై గ్రామపంచాయతీ అధికారులు స్పందించి, రహదారిని మరమ్మతు చేయడంతో పాటు నిల్వ నీరు తొలగించి, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ భూమి పూజ



సదాశివపేట: విజన్ ఆంధ్ర: ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సి సి రోడ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం నిజాంపూర్లో ల అధ్యక్షుడు ఆధ్వర్యం లో నిర్మాణ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కరణం ఆదిత్య మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు సదాశివపేట మండలానికి 1సంవత్సరంలో దాదాపు 2 కోట్ల రూపాయల ఫండ్ ఇవ్వడం సంతోషకరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాంపూర్ గ్రామ సర్పంచ్ జోగ్రిగల తులసి సత్యనారాయణ. సీనియర్ నాయకులు సారా క్రిష్ణ, అంబదాస్, శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శిలు నామ హరీష్. ఉక్కిస భరత్ యాదవ్, నాయకులు లక్ష్మయ్య, సత్యనారాయణ , బీజేవైఎం అధ్యక్షుడు కాశినాథ్, నాగరాజు, సుభాష్ ,మొగులయ్య, అనిల్, మల్లేశం, పాండు, శ్రీనివాస్, శ్రీక్రిష్ణ, పవన్, బన్నీ, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఇండ్ల కనకయ్య...



కుకునూరుపల్లి, జూన్ 3,విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం గాంధీభవన్ నుండి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేరుతో లేఖ విడుదల అయింది. ఈ సందర్భంగా ఇండ్ల కనకయ్య మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఎంజేపీటీ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక పర్యవేక్షణ

పెద్ద శంకరంపేట్, జూలై 3: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలోని ఎంజేపీటీ బీసీ గురుకుల పాఠశాలలో కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ అధికారి ఎన్. జగదీష్ కుమార్ పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులు, గురుకుల పాఠశాల సిబ్బందితో కలిసి వివరాలు తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ప్రతి విద్యార్థికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలో ఆహార నాణ్యత, తాగునీటి పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యంపై



జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల స్పెషల్ అధికారి ఎన్. జగదీష్ కుమార్ తెలిపారు.

# మొబైల్ ఫోన్లు అప్పగింత...

బోధన్, జులై 03 (విజన్ ఆంధ్ర) : బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లకు సంబంధించిన ఫిర్యాదులపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) పోర్టల్ ద్వారా సాంకేతిక విచారణ చేపట్టి, మొత్తం 6 మొబైల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేసి శుక్రవారం వాటిని సంబంధిత యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓ. రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్ను భద్రపరచుకోవాలని, అపరిచిత వ్యక్తులకు



ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు లేదా బ్యాంకింగ్ సమాచారం వెల్లడించవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ విశాల్, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు

# కాంగ్రెస్ నాయకత్వం చేతిలో రాష్ట్ర పాలన దిశ తప్పింది..

## -మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

భూపాలపల్లి జిల్లా జులై 03(విజన్ ఆంధ్ర ) బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి స్పష్టమైన విజన్, దీర్ఘకాలిక ప్రణాళిక, ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకత్వం అవసరమని అన్నారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆ దిశ కనిపించడం లేదని విమర్శించారు.

రాష్ట్రంలో ఎక్కడ చూసినా అదేవిధంగా జిల్లాలో కూడా ఎక్కడ చూసినా ప్రభుత్వ వైఖరి ముఖ్యమంత్రి మొదలుకొని కింది స్థాయి వరకు ఒకటే పని.

అసత్య ప్రచారాలతోటి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు తప్ప. వాస్తవాలకు దగ్గరకు పరిపాలన చేయాలనేట్టువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్టు కనబడడం లేదు.

అందులో భాగంగా రాష్ట్రంలో జరిగినటువంటి అప్పు కేంద్ర ప్రభుత్వం యొక్క కమిటీ కాగ్ నివేదికలో ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అప్పు విషయాలు పార్లమెంటులో ఈనాటి కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని కప్పిపుచ్చుకోవడం కోసం గత ప్రభుత్వం అప్పులు చేసింది మేము ఆపు తీర్చడానికి సమయం సరిపోతుంది అని తప్పించుకోవడానికి దృశ్యప్రచారం చేస్తున్నారు.

అందులో భాగంగానే మొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నేను అవసరమైతే తెలంగాణ భవనానికి వస్తా చర్చకు సిద్ధమా అని చెప్పడం జరిగింది.

నిన్న టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మరియు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ భవనానికి చర్చలో పాల్గొనడానికి



సిద్ధంగా ఉన్నారు.

మళ్లీ మాట మార్చి వేదిక గన్పార్క్ వద్దకు రండి అక్కడ చర్చిద్దాం అని చెప్పి అక్కడికి చేరుకునేటటువంటి మా రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు గారిని మరియు టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు.

ఈ ప్రభుత్వానికి చాతకాక ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలతో బయటపడాలని చూస్తా ఉన్నది. అయ్యా ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల ఏడు నెలల అవుతుంది.

పాలనలో సమన్వయం లేదు, అభివృద్ధి కార్యక్రమాలు లేవు, ప్రజా సమస్యల పరిష్కారంలో స్పష్టత లేదు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, రైతులు, యువత,మహిళలు, ఉద్యోగులు, పేద మరియు మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే విదంగాఎభూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం గది వద్ద మనుషుల అవయవాలను కుక్కలు పీక్కు తింటున్నాయి. ఇంతకంటే ఘోరం ఎక్కడైనా ఉంటుందా..?

ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు, ప్రజలు అల్లాడుతుంటే ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు కళ్ళు కనబడటం లేదా..?, అధికారులు వారు ఏం చేస్తున్నారు..? ఈ వేదికగా అని నిలదీశారు.

రాష్ట్రంలో 'రైతు భరోసా' పథకం ఊసే లేదని, పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని అటకెక్కించారని మండిపడ్డారు.

గత ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలన్నీ ఈ ప్రభుత్వంలో పూర్తిగా నిలిచిపోయాయని,అర్హులకు ఏ ఒక్క పథకమూ అందడం లేదన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస పర్యవేక్షణ లేదు. ప్రజల ప్రాణాలన్నా, మరణించిన వారి దేహాలన్నా ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు.

స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి ఆసుపత్రి సౌకర్యాలపై, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు.

ప్రజలకు అధిక ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆనాడు ఢిల్లీలోని కేంద్రమంత్రి నితిన్ ఘట్కారి గారిని తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి వారిని కలిసి భూపాలపల్లి పట్టణంలో ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్యను వివరించి బైపాస్ రోడ్డు మంజూరు చేయించడం జరిగింది.

బైపాస్ రోడ్డు యొక్క స్థల సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది.

ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ గెలవడంతో బైపాస్ రోడ్డు యొక్క పనులు నిలిచిపోయాయి.

అంతే కాకుండా భూపాలపల్లి పట్టణంలో అభివృద్ధి మొత్తం మంజూరునగర్ నుండి చెల్పూర్ వైపు వేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం మంజూరునగర్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని నిర్మించడం జరిగింది.

దానికి నిధులు సరిపోకపోవడంతో ఆ పనులు అక్కడే నిలిచిపోయాయి. నేటి నియోజకవర్గం ప్రజా ప్రతినిధి ఆ బిల్డింగ్ నిరుపయోగంగా ఉన్నది అక్కడ మార్కెట్ అవసరం లేదు అక్కడ ఇంకా వేరే ఏదైనా యాక్టివిటీ కొరకు ఉపయోగిద్దాం అని మాటలు మాట్లాడడం ఆశ్చర్యకరమని అన్నారు.

# ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు

**-మానకొండూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (ూ×=) ఓటు మ్యాపింగ్ కార్యక్రమం**

**-ఓటరు జాబితా పారదర్శకతకు ఖచ్చితమైన సమాచారమే కీలకమన్న కూన శ్రీశైలం గౌడ్**

**-కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పాల్గొన్న పలువురు నాయకులు**



కుత్బుల్లాపూర్, జూలై 3 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐఆర్ (ూ×=) ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బెజ్జంకి మండలంలోని గుగ్గిలం గ్రామం, తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామాల్లో చేపట్టిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఓటరు జాబితాను పరిశీలించారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన సమాచారంతో ఓటు మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

ఓటరు జాబితా పారదర్శకంగా, విశ్వసనీయంగా ఉండాలంటే బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలిసి అవసరమైన వివరాలను నమోదు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ఓటు మ్యాపింగ్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, జాబితాలోని వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించడమే ప్రధాన లక్ష్యమని నాయకులు వివరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు మ్యాపింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# బోనాల వేడుకలకు ప్రభుత్వ ఆర్థిక సాయం

**- అర్హత కలిగిన అమ్మవారి ఆలయాలకు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక నిధులు**

**-బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ**

**-అవసరమైన పత్రాలతో గడువులోపు దరఖాస్తు చేయాలని కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపు**

కుత్బుల్లాపూర్, జూలై 3 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనాల మహోత్సవాల నిర్వహణకు అర్హత కలిగిన అమ్మవారి ఆలయాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందిస్తున్న నేపథ్యంలో, అర్హత కలిగిన ఆలయ కమిటీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కోరారు. ఆర్థిక సాయం పొందేందుకు అర్హత కలిగిన అన్ని అమ్మవారి ఆలయ కమిటీలు 2026 జూలై 5వ తేదీలోగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తుతో పాటు అవసరమైన అన్ని పత్రాలను పూర్తిగా జతచేయాలని తెలిపారు.

దరఖాస్తుకు కమిటీ లెటర్‌హెడ్‌పై వినతిపత్రం, కమిటీ బ్యాంకు ఖాతా వివరాలు (పాస్‌బుక్ లేదా బ్యాంకు ఖాతా ప్రతులు), కమిటీ సభ్యుల ఆధార్ కార్డు ప్రతులు, ఆలయానికి సంబంధించిన మూడు ఫొటోలు తప్పనిసరిగా సమర్పించాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి పత్రంపై కమిటీ అధికారిక ముద్ర (స్టాంపు)తో పాటు కమిటీ ప్రతినిధుల సంతకాలు ఉండాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని అర్హత కలిగిన ప్రతి ఆలయ కమిటీ సద్వినియోగం చేసుకుని, బోనాల మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించాలని కొలన్ హన్మంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# టేకులపల్లి నూతన ఎస్.ఐ. కె. తిరుపతికి ఘన సన్మానం



టేకులపల్లి జులై 03 (విజన్ ఆంధ్ర ) : టేకులపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. తిరుపతి ని భట్టి యువసేన ప్రెసిడెంట్ నవీన్ కుమార్ దంతోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ దంతోజు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. పోలీసు--ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని పేర్కొన్నారు.

అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీ కె. తిరుపతి కి పుష్పగుచ్ఛం అందజేసి విజయవంతమైన పదవీకాలాన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భట్టి యువసేన సభ్యులు పాల్గొని నూతన ఎస్.ఐ.కు అభినందనలు తెలిపారు.

# రోడ్డున పడ్డ డైట్ ఉద్యోగుల కుటుంబాలు

**- మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంది ఇందుకా ?**





బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి.) జులై 3:- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా విద్య శిక్షణ" డైట్ "కళాశాలలో వివిధ పాఠ్యంశాలను భోదిస్తున్న గెస్టు ఫ్యాకల్టీ ,తాత్కాలిక వేతనంతో పనిచేస్తున్న అధ్యాపకుల కుటుంబాలు విదిన పడ్డాయి. దీంతో మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంది ఇందుకా ? అని డైట్ ఉద్యోగులు ఆవేదనని వ్యక్తం చేస్తున్నారని జాతీయ వ్యాయమ విద్య మైత్రి సంగం,తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి.సత్య గౌడ్, శుక్రవారం హైదరాబాద్ నుండీ ఆదిలాబాద్ వేలుతు బాల్కొండ లో పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి బి.నర్సింగ్ రావు ఆదిలాబాద్ కు వెళ్లే ముందు మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలన్ ఐ.ఏ.ఎస్ జారి చేసిన ఉత్తర్వు నెం.33/యన్ 1/టి. ఎస్. ఈ. ఆర్. టి /2026,

తేదీ 28-06-2026 ప్రకారంగా రాష్ట్రవ్యాప్తంగా డైట్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫాకల్టీ లెక్చరర్ లతో పాటు ఫిజికల్ డైరెక్టర్లను తిరిగి విధుల్లో తీసుకోరాదని వీరి స్థానాల్లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న గజిటెడ్ హెడ్మాస్టర్ లను స్కూల్ అసిస్టెంట్లను ఫిజికల్ డైరెక్టర్లను పొరుగు సేవలుగా నియమాక పద్ధతిలో తీసుకోవాలని ఉత్తరువు జారీ చేశారు దీంతో ఎన్నో సంవత్సరాలనుండి పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగుల కుటుంబాలు విదినపడి ఆందోళన చెందుతున్నారని సత్య గౌడ్ , ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రిగా ఉంటూ ఆయనకు వ్యతిరేకంగా పై ఉత్తర్వులు ఇచ్చారా తెలియడంలేదని దీంతో విదిన పడ్డ ఉద్యోగుల కుటుంబాలు ఎలా జీవించాలని ప్రశ్నిస్తున్నారు. పైగా ఏ ఉద్యోగానికి కూడా డైట్ గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగుల వయసు మీరు పోయిందని తిరిగి డైట్ ఉద్యోగుల్ని విధుల్లోకి తీసుకొని కాంటాక్ట్ పద్ధతిలో ఐదు సంవత్సరాలు పని చేసిన తర్వాత శాశ్వత ఉద్యోగులుగా నియమించితే రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మీ సత్య గౌడ్ నరసింగ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా ఇదివరకు పనిచేసిన గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగుల భార్యలు కుటుంబంలోని అమ్మానాన్నలు తమ కుటుంబాలని పొసించుకొనేందుకు కొందరు ఉపాధి హామీ పనికి,మరి కొందరు తాపీ మేస్త్రిల వద్ద రోజు వారి కూలికి వెళ్తు,మరి కొందరు బీడీలు చుట్టే పనిని చేపట్టడం జరుగుతుందని ఇలా రాష్ట్ర వ్యాప్తంగ "డైట్" గెస్ట్ ఫాకల్టీ, తాత్కాలిక వేతనంతో పని చేస్తున్న అధ్యాపకుల కుటుంబాలు వీధిన పడి తినడానికి ఆహార కొరత ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూనే రాష్ట్ర వ్యాప్తంగ డైట్ కళాశాలల్లో గెస్ట్ ఫాకల్టీ, తాత్కాలిక వేత నంతో పని చేస్తున్న అధ్యాప కులకు గత 8 నెలల నుండి వేతనాలు లేవని అనేక మంది గెస్ట్ ఫాకల్టీ, తాత్కాలిక వేత నంతో పని చేస్తున్న ఉద్యోగులు తమ కుటుంబాలని పోసించు కొనేందుకు 2/- నుండి 3/- రూపాయల వడ్డీకి తెచ్చు కొని తమ కుటుంబాలను పోసించు కుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

**గత ఏడాది హై కోర్టు లో కూడా**

గత సంవత్సరశీ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆగాల మేఘాల మీద డైట్ కళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగుల నియమాకం కోసం పత్రికా ప్రకటన లు ఇవ్వాల ని సర్కులర్ ఆర్. సి.నం 55/ చీ1/టీ. ఎస్. సి. ఈ. ఆర్. టీ./2020,తేదీ 10-06-2025.జారీ చేయడంతో గెస్ట్ ఫాకల్టీ ఉద్యోగు ల్లో (21) కొందరు ఉద్యోగులు గత విద్యా సంవత్సరశీ కూడా సర్వీస్ లో కొనసాగించాలని హైకోర్టును 01-05-2025 న ఆశ్రయించగా పిటిషన్ నం 14145/ 2025 ప్రకారంగా కోర్ట్ విచారణ చేపట్టింది. ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో తో పాటు సీనియర్ నాయకులైన కేశవరా వు గార్లకు విన్నవించుకోగ వారూ తమ సమస్యలపై ముఖ్యమంత్రి తో విన్నవిస్తామని హామీ ఇవ్వడంతో గత ఏడాది డైట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకున్నా రని వారు వివరించారు.

**ముఖ్య మంత్రి ఆదుకోవాలి**

రాష్ట్ర వ్యాప్తంగా డైట్ కళాశాలల్లో గెస్ట్ ఫాకల్టీ ,కాంట్రాక్టు గ పనీ చేస్తున్న తమను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు మా కుటుంబాలని ఆదుకోవాలని గెస్ట్ ఫాకల్టీ,కాంట్రాక్టు ఉద్యోగులు పత్రిక ప్రముఖంగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు. మేము గత కొన్ని ఏళ్లుగా మా ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తారనే ఆశతో డైట్ కళాశాలల్లోనే పనీ చేస్తున్నా రని ,వారు వివ రించారు.

# హాస్టల్ ఆవరణే చెత్తకుప్పగా మారిందా..?



**తడికలపూడి రోడ్లో జ్యోతిబాపూలే**

**-బాలుర హాస్టల్ ఆవరణలో పేరుకుపోయిన చెత్త**

**- గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాక చాలా రోజులైందని వార్డెన్ సమాచారం**

**- విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళన**

టేకులపల్లి జులై 03 (విజన్ ఆంధ్ర): టేకులపల్లి మండలం ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన వసతి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో జ్యోతిబాపూలే బాలుర హాస్టళ్లను నిర్వహిస్తున్నప్పటికీ, టేకులపల్లి మండలం తడికలపూడి రోడ్ లో జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో పారిశుద్ధ్య పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి.హాస్టల్ ఆవరణలోనే పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్త, కాల్చిన చెత్త అవశేషాలు హాస్టల్ ప్రాంగణంలోనే ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో చెత్తలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హాస్టల్ వార్డెన్ తెలిపిన వివరాల ప్రకారం, చెత్తను తరలించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ చాలా రోజులుగా హాస్టల్కు రాలేదని, పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

ప్రస్తుతం హాస్టల్లో నివసిస్తున్న విద్యార్థులు ఇదే వాతావరణంలో ఉండాల్సి వస్తుండటంతో, వారి ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఉండాల్సిన హాస్టల్ ప్రాంగణం చెత్తకుప్పగా మారడం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

స్థానికులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి హాస్టల్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, ఇకపై క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే సంబంధిత అధికారులు హాస్టల్ను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు ఉంటే తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

టేకులపల్లి మండల ప్రజల ప్రశ్నలు..?

హాస్టల్ ఆవరణలో ఇంత చెత్త పేరుకుపోవడానికి కారణమేంటి?

గ్రామపంచాయతీ ట్రాక్టర్ క్రమం తప్పకుండా ఎందుకు రావడం లేదు?

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య భద్రతపై సంబంధిత అధికారులు దృష్టి సారించారా?

వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటారా?

# గంటలోనే మిస్సింగ్ వ్యక్తిని గుర్తించిన ఏన్కూరు పోలీసులు



ఏన్కూరు, జులై 3(విజన్ ఆంధ్ర): తప్పిపోయిన వ్యక్తిని ఫిర్యాదు అందిన గంటలోనే ఏన్కూరు పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని నూకలంపాడు గ్రామానికి చెందిన వేల్పుల యాకూబ్ తన కుమారుడు వేల్పుల ప్రవీణ్ కుమార్ (21) బీటెక్ చదువుతున్న విద్యార్థి కనిపించడం లేదని శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ప్రవీణ్ కుమార్ ఘట్కేసర్లోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతూ శ్రీనివాస్ హాస్టల్లో ఉంటున్నాడు. వేసవి సెలవుల సందర్భంగా గత నెల 13న ఇంటికి రావాలని తండ్రి ఫోన్ చేయగా, రెండు రోజుల్లో వస్తానని చెప్పి రాలేదు. అనంతరం ఖమ్మంలో స్నేహితుల వద్ద ఉన్నానని తెలిపాడు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమారుడిని గుర్తించి తనకు అప్పగించాలని యాకుబ్ పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు ఏన్కూరు పోలీసులు వెంటనే స్పందించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గాలింపు చర్యలు చేపట్టారు. సెల్ఫోన్ సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఖమ్మం పట్టణంలో గంట వ్యవధిలోనే మిస్సింగ్ వ్యక్తిని సురక్షితంగా గుర్తించి(ట్రేస్ చేసి) పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. మిస్సింగ్ కేసులపై పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తారని, కుటుంబ సభ్యులు కనిపించకుండ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# ఎన్యూమరేషన్ ఫారంను బీఎల్ఓ కు అందజేసిన కలెక్టర్



**- ఈ నెల 24 లోపు ఎన్యూమరేషన్ ఫారంలు అందించాలి : కలెక్టర్**

నిజామాబాద్, జులై 03:( విజన్ ఆంధ్ర ) ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తన ఎన్యూమరేషన్ ఫారంను బీ.ఎల్.ఓకు అందజేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అయిన జూన్ 25వ తేదీన బీఎల్ఓ, సూపర్వైజర్ లు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ (నివాసానికి)కు వచ్చి రెండు ఎన్యూమరేషన్ ఫారంలను అందజేసి వెళ్లారు. వాటిని పూర్తి వివరాలతో నింపిన అనంతరం కలెక్టర్ గురువారం సాయంత్రం బీఎల్ఓ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి క్యాంప్ కార్యాలయానికి పిలిపించుకుని వివరాలతో నింపిన ఎన్యూమరేషన్ ఫారం అందజేశారు. మరో ఎన్యూమరేషన్ ఫారంపై బీఎల్ఓ సంతకం చేసి ఎక్ నాలెడ్జ్ మెంట్ రూపంలో కలెక్టర్ కు అందించారు. ఎన్యూమరేషన్ ఫారం స్వీకరించినట్టుగా ఆన్ లైన్ ద్వారా బీ.ఎల్.ఓ మొబైల్ యాప్ లో అప్ డేట్ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణలో అందరూ పాల్గొనాలని ఓటర్లను కోరారు. ఈ నెల 24వ తేదీ నాటితో గడువు ముగియనున్నందున, ప్రతి ఓటరు నిర్దేశిత గడువు లోపు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓ కు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినయ్ సాగర్, బీ.ఎల్.ఓ రుక్మిణి, సూపర్వైజర్ హరీష్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా రేగటి రాజబాబు ఎన్నిక



మల్హర్, జులై 03 విజన్ ఆంధ్ర : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రస్మా (తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజ మాన్యాల సంఘం) జిల్లా ఆర్గనై జేషన్ సెక్రటరీగా మల్హర్ రావు మండలం రుద్రారం విజ్ఞాన జ్యోతి విద్యా మందిర్ కరస్పాండెంట్ రేగటి రాజబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ముఖ్య సమావేశంలో సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, విద్యా ప్రమాణాల పెంపునకు అందరినీ కలుపుకొని నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాజబాబు ఎన్నిక పట్ల జిల్లాలోని పలువురు విద్యావేత్తలు, పాఠశాలల కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# దోమ్మర పోచంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీలో 'ఫ్రైడే--డ్రై డే'కు విశేష స్పందన

**-దోమల వ్యాప్తి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించిన అధికారులు**

**-డెంగ్యూ, మలేరియా నివారణకు నిల్వ నీటిని తొలగించాలని సూచన**

**-పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డిప్యూటీ కమిషనర్ పిలుపు**

దుండిగల్, జులై 3 (విజన్ ఆంధ్ర); దుండిగల్ సర్కిల్ పరిధిలోని దోమ్మర పోచంపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి సకాలంలో నిర్మూలించడం ద్వారా అంటువ్యాధుల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఇంటి పరిసరాల్లో ఉన్న కుండీలు, పాత టైర్లు, ఉపయోగంలో లేని పాత్రలు, నీటి ట్యాంకులు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ శుభ్రం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి సహకరిస్తే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



కార్యక్రమంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సిబ్బంది కాలనీలో చెత్తను సేకరించి, తడి--పొడి వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించాల్సిన అవసరాన్ని స్థానికులకు వివరించారు. ఎంటమాలజీ విభాగం అధికారులు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటి పరిసరాల్లో పాటించాల్సిన పరిశుభ్రత చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఎంటమాలజీ విభాగానికి చెందిన శ్రీనివాస్తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పరిరక్షించాలి

### – జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ

ఏన్కూరు, జూలై 3(విజన్ ఆంధ్ర): ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండాలో పాఠశాలలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలు, పంట కుంటలను ఆమె పరిశీలించారు. గ్రామాలలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతల పనులను సందర్శించి, వాటి పురోగతి, నాణ్యతపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో కామన్ సోక్ పిట్స్, హౌస్ సోక్ పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వృధాగా పోయే నీటిని ఒడిసిపట్టి భూమిలో ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మించాలని, తద్వారా ప్రతి భవనంపై పడినటువంటి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పడాలని ఇందు కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు అవసరమని తెలియజేశారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్, నివాస సముదాయాల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ పొలాల్లో పంట గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలు పెంపొందించాలని, అవసరమైనప్పుడు ఆ నీటినే పంటల సాగుకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణానికి రాయితీలు ఉంటాయని, అర్హులైన రైతులకు ప్రాధాన్యతనిస్తూ పంట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీరామ్, ఏడిఏ కరుణశ్రీ, ఎంపీడీ జీవీఎస్ నారాయణ, ఏపీవో సూరయ్య, ఏఓ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఈసీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ల బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలి

కుల్కచర్ల, జులై, 03(విజన్ ఆంధ్ర): ప్రాథమిక సహకార సంఘాల బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని పరిగి నియోజక వర్గ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి కుల్కచర్ల మండల పీఏసీఎస్ చైర్మన్ గా బీరెడ్డి, వైస్ చైర్మన్ గా అశోక్ కుమార్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పీఏసీఎస్ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే వారిని సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులు రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అంతేకాకుండా రైతు సంఘాలను ఏర్పాటు చేసుకుని వారికి రుణ సదుపాయం అందించి అండగా నిలిచే బాధ్యత పీఏసీఎస్ పాలకమండలి పై ఉంటుందన్నారు. రైతులకు నూతన పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తమకు వచ్చిన ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకుని రైతు సంక్షేమానికి కృషి చేస్తామని పాలక మండలి సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన పీఏసీఎస్ నూతన పాలకవర్గం

### - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

పరిగి, జూలై 03(విజన్ ఆంధ్ర ): పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. శుక్రవారం పరిగి పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్ ) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్‌గా పార్థసారథి పంతులు ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్మన్‌గా రాజ పుల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్ పర్సన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, కాంగ్రెస్ పార్టీ పరిగి మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, మల్లేష్ యాదవ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మా వార్డుకు రోడ్డేయండి మహాప్రభో..!

**సమస్యలతో సతమతమవుతున్న ఇబ్రహీంపల్లి**

**- 15 ఏళ్లుగా రోడ్డు కోసం ఎదురుచూపులు..ఎన్నికల హామీలు కాగితాలకే పరిమితం**

**- గుంతలతో నిండిన రోడ్డు.. ప్రమాదకర విద్యుత్ వైర్లు.. మురికి నీటి బావితో నిత్యం భయాందోళన**

**- ఇబ్రహీంపల్లి ప్రజల ఆవేదనకు ఎప్పుడు స్పందిస్తారు..?బాధ్యులపై స్థానికుల ఆగ్రహం**





చేవెళ్ల, జూలై 03 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ 11వ వార్డు – ఇబ్రహీంపల్లి ప్రజలు కనీస మౌలిక సదుపాయాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో సమస్యల వలయంలోనే కొట్టుమిట్టాడుతున్నారు. గత 15 సంవత్సరాలుగా రోడ్డు నిర్మించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. రోడ్డు ఎక్కడ బాగుందో వెతుక్కుంటూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హడావుడిగా శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేసినప్పటికీ, ఎన్నికలు ముగిసి నెలలు గడిచినా ఒక్క అడుగు కూడా పనులు ముందుకు సాగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. రోడ్డు మొత్తం పెద్దపెద్ద గుంతలతో నిండిపోవడంతో ద్విచక్రవాహనదారులు తరచూ ప్రమాదాలకు గురై తీవ్ర గాయాల పాలవుతున్నారని చెబుతున్నారు. అదే రోడ్డు పక్కన వీధి దీపాల విద్యుత్ వైర్లు చేతికి తాకేంత ఎత్తులో వేలాడుతూ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళన కలిగిస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి వాటిని సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు వార్డులోని మంచినీటి బావి పూర్తిగా మురికి నీటితో నిండిపోయి దుర్వాసన వెదజల్లడంతో పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. బావి పరిసరాల్లో విషపూరిత పాములు సంచరిస్తుండటంతో చిన్నారులు, మహిళలు భయంతో జీవనం సాగిస్తున్నారని చెబుతున్నారు. గతంలో ఇదే బావి వద్ద జరిగిన విషాద ఘటనలో ఓ బాలుడు ప్రాణాలు కోల్పోయినా ఇప్పటికీ శాశ్వత చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా రోడ్డు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించడంతో పాటు ప్రమాదకర విద్యుత్ వైర్లను తొలగించి, మురికి బావిని శుభ్రపరచి భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను, ప్రజాప్రతినిధులను స్థానికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన బాధ్యతను విస్మరించిన అధికార యంత్రాంగం, ఎన్నికల హామీలతో సరిపెట్టుకున్న ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా కళ్లుతెరిచి చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# కొత్త మేడేపల్లి ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు అనుమతి

ఏన్కూరు, జూలై 3(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గొత్తి కోయల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలలో గత కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కొత్త మేడేపల్లి గ్రామంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు రూ.2 లక్షల నిధులు మంజూరు చేశారు. నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం అటవీశాఖ అధికారుల అభ్యంతరం తెలపడంతో పాఠశాల నిర్మాణ పనులు ఆగిపోయాయి. తాజాగా ప్రస్తుత కలెక్టర్ టిఎస్.దివాకర అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకొని జిల్లాస్థాయి కమిటీ ద్వారా కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు ఉత్తర్వులిచ్చారు. కాగా ప్రభుత్వ పాఠశాల బేస్మెంట్ నిర్మాణం పూర్తి కావచ్చిందని, త్వరలోనే కంటైనర్ స్కూల్ ఏర్పాటు కానున్నట్లు ఎంఈఓ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వరుణ మహా యాగం...

బోధన్, జూలై 3 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని సంకల్పిస్తూ బోధన్ పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం ధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ మహారాజ్ ఆధ్వర్యంలో వరుణ మహాయాగం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. మహాయాగం బాసరకు చెందిన వేదభారతి విద్యాపీఠం వేదపండితులు, వేద విద్యానందగిరి స్వామీవారి ఆశీర్వచనాలతో వేదపండితులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞయాగాదులు, పూర్ణాహుతి నిర్వహించి వరుణ దేవునికి ఆరాధనలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని, ప్రకృతిలో సమతుల్యత నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యాగంలో ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మికవేత్తలు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీ ఆశీర్వచనం అందించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ మహాయాగం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనారోగ్యంతో రువ్వి సర్పంచ్ నక్క మల్లేష్ మృతి



ముధోల్ :జూలై 03:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలంలోని రువ్వి గ్రామ సర్పంచ్ నక్క మల్లేష్ అనారోగ్యంతో శుక్రవారం కన్ను మూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

నక్క మల్లేష్ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందారు. ఆయన ఆకస్మిక మృతి వార్తతో రువ్వి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్థులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రైతు సంబరాలు

మల్యాల, జూలై 03 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సోనియా గాంధీ గుడి వద్ద రైతు భరోసా నిధుల విడుదల సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ. 9,000 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.

?ఈ సందర్భంగా మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ: ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వంగా రైతు పక్షపాతిగా నిలిచింది. పెట్టుబడి భారం తగ్గించి, పంట సాగుకు భరోసా కల్పిస్తూ ఎకరాకు రూ. 6,000 చొప్పున ఏకకాలంలో రూ. 9,000 కోట్ల నిధులు విడుదల చేయడం దేశ చరిత్రలోనే ఒక అద్భుతం. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేపట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వమని నిరూపించుకుంది. ?ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, నిరాధారమైన ఆరోపణలు చేసినా రైతులు నమ్మే పరిస్థితి లేదని వారు స్పష్టం చేశారు. అనంతరం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, రైతులు కలిసి ఘనంగా పాలాభిషేకం చేశారు. బత్తిని శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచులు, ఉపసర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# భూముల రీ సర్వే పై అవగాహన...

బోధన్, జులై03 (విజన్ ఆంధ్ర) : బోధన్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి-- తెలంగాణ భూముల రీ-సర్వే కార్యక్రమంపై శుక్రవారం గ్రామ సభ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు భూముల రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలు, భూ రికార్డుల ఖచ్చితత్వం, రైతులకు కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం ప్రభుత్వ మార్గదర్శకాలపై తహసీల్దార్ విఠల్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ భూ వివరాలను సరిచూసుకొని రీ-సర్వే కార్యక్రమానికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సర్వే పూర్తి అయిన తర్వాత ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించబడుతుందని, భూములకు సంబంధించిన రికార్డులు డిజిటల్ మ్యాపింగ్ ద్వారా ఆన్ లైన్ లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. రైతులు



తమ పట్టా పాస్ పుస్తకాలు, లింక్ డాకుమెంట్స్ భూముల హద్దులకు సంబంధించిన సర్వే బృందాలకు సంహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు, సర్వే, భూ రికార్డుల శాఖ అధికారి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, వార్డు కౌన్సిలర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ పూర్వ వైభవం దిశగా సీతారాంపూర్ సీతారామచంద్ర ఆలయం

## - పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

## - 3 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభం

షాబాద్, జూలై 3(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో ఉన్న పురాతన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలే యాదయ్య శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సుమారు మూడు కోట్ల దేవాదాయ శాఖ ఆదాయంతో, 2 సంవత్సరాల కాలంలో పూర్తి చేసే విధంగా ఈ మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ఈ ఓ శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథిలుగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, సహాయ స్థపతి వెంకటేష్ పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని



అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆలయం పునర్నిర్మాణం అనంతరం మరింత వైభవంగా భక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆలయం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని భక్తులు ఆకాంక్షించారు. పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తై స్వామివారి దర్శనం మరింత సౌకర్యవంతంగా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య, మాజీ సర్పంచ్ పాండు రంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్, సర్పంచ్ లు, సీతారాం పూర్ గ్రామ ఉప గోపాల్,గ్రామ పెద్దలు ఏకాంబరం రెడ్డి,వార్డు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

బోథ్, జూలై 3. (విజన్ ఆంధ్ర) : మెనూ లో సూచించిన విధంగానే విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఎంపిడిఓ రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన బోథ్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు. వంటశాలను పరిశీలించిన ఆయన వార్డెన్ కు పలు సూచనలను తెలిపారు. వర్ష కాల నేపథ్యంలో వంటశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు. వండిన ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం.

పరిగి, జూలై 03(విజన్ ఆంధ్ర ): దోమ మండలం గుండాల్ గ్రామానికి చెందిన వేపూరి రామయ్య గత రాత్రి మరణించారు. మరణ వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాతన్నగారి జగత్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియలకు రూ. 5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు కోళ్ల వెంకటయ్య, బోయిని బాల్ రాజ్, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో స్పాట్ అడ్మిషన్లు



కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 3 (విజన్ ఆంధ్ర): కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) కాటారంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. ప్రస్తుతం 7వ తరగతిలో 12 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి లో 17 సీట్లు, బైపిసి లో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థినులు సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత విద్యా ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లతో పాఠశాలలో హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. అర్హత గల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా- రామచంద్రారెడ్డి



చెందిన వేపూరి రామయ్య అనారోగ్యంతో గత రాత్రి మరణించారు. మరణ వార్త తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల రామచంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తక్షణ అవసరాలకు 5 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం ఎంజేపి బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం

**- కాలానుగుణ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన**

**- పరిశుభ్రత పాటించాలని వైద్యుల సూచనలు**

కాటారం డివిజన్ ప్రతినిధి జూలై 3 (విజన్ ఆంధ్ర) : కాటారం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపి) బాలుర వసతి గృహంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) కాటారం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మౌనిక విద్యార్థులు, సిబ్బందికి కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతో పాటు టైఫాయిడ్, డయేరియా, కామెర్లు వంటి కలుషిత నీరు, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. వ్యాధుల నివారణకు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమతెరలు వినియోగించడం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం, వేడి ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తప్పనిసరి అని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య





కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని వంటశాలను తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా కాటారంలోని ప్రథమ చికిత్స కేంద్రాలను సందర్శించిన వైద్య బృందం, అక్కడ ప్రథమ చికిత్స మాత్రమే అందించి, ఇతర కేసులన్నింటినీ పీహెచ్‌సీ కాటారంకు రెఫర్ చేయాలని సిబ్బందికి ఆదేశించింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ సుమన్, ఏఎన్ఎం శ్యామలత, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, రుక్సానా పాల్గొన్నారు.

# మతుకు దూరం.. విదతో మీ భవిషతు: డీసీపీ భాసర్

బెల్లంపల్లి , జూలై 3 విజన్ ఆంధ్ర : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పిలుపునిచ్చారు. తాండూర్ మండలం లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాలను శుక్రవారం సందర్శించిన ఆయన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్‌తో పాటు ఇతర మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అలాంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా పాఠశాల లేదా హాస్టల్ నుంచి వెళ్లిపోవద్దని హెచ్చరించారు. కష్టపడి చదివితేనే ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించవచ్చని, ఆర్థికంగా ఎదగడంతో పాటు సమాజంలో గౌరవం,



గుర్తింపు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ విజయాలతో తల్లిదండ్రులు, పాఠశాల, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ ఎస్.వి. కిరణ్ కుమార్, తాండూర్ సీఐ దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాస్టర్ల సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం సమన్వయ వేదికగా నిలుస్తుంది

## దేవర సమతవెంకట్ రెడ్డి

చేవెళ్ల, జూలై 03 (విజన్ ఆంధ్ర) : పాస్టర్ల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ మండలాల పాస్టర్ల సేవల కోసం చేవెళ్ల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... పాస్టర్లు ఎదుర్కొనే సమస్యలను ఒకే చోట స్వీకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందన్నారు. పాస్టర్లకు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా సేవా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని ఆశాభావం



వ్యక్తం చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు, పాస్టర్లు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ 17 వార్డు కౌన్సిలర్ ముదవత్ కృష్ణానాయక్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా పాత విధానంలోనే పంపిణీ చేయాలి: సీపీఎం

సత్తుపల్లి, జూలై 3: (విజన్ ఆంధ్ర) రైతులకు అవసరమైన మేర యూరియాను కొరత లేకుండా అందుబాటులో ఉంచి, రైతు ఫర్టిలైజర్ యాప్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే పంపిణీ చేపట్టాలని సీపీఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతు ఫర్టిలైజర్ యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నెట్‌వర్క్, సాంకేతిక సమస్యలతో ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా కొరత ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాత విధానంలోనే యూరియా పంపిణీ కొనసాగించి, అవసరమైన మేర నిల్వలు ఉంచి సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు, నాయకులు మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, చప్పిడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ వసంతకుమారి

చౌటకూర్ జూలై 03 (విజన్ ఆంధ్ర): మండలంలోని బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను స్పెషల్ ఆఫీసర్ వసంతకుమారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పరిపాలనా రికార్డులను పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా పరిశీలించిన ఆమె, విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలపై ఆరా తీసి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల



తహసీల్దార్ కిష్టయ్య, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అనురాధ, గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అలేఖ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడ్దాన్పల్లిలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

చౌటకూర్ జూలై 03 (విజన్ ఆంధ్ర ):– చౌట్కూర్ మండల పరిధిలోని తాడ్దాన్పల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు, హోమాలు, మంగళ వాయిద్యాల నడుమ విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ మఠం బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం గ్రామ ప్రజలు నిర్వహించిన ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొని, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్రకళ-- చంద్రయ్య, పెంటయ్య, నిసార్, లడ్డు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల క్షేమం.. రైతుల సుభిక్షం కోసం అమ్మవారికి ప్రత్యేక పూజలు

బెల్లంపల్లి, జూలై 3 విజన్ ఆంధ్ర : మహారాష్ట్రలోని ప్రసిద్ధ చాంద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కన్నాల గ్రామ సర్పంచ్ నాతరి మల్లమ్మ కుటుంబ సభ్యులు బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, అధిక దిగుబడులు సాధించి ప్రతి రైతు కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నారు. అలాగే అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నాతరి సంధ్యారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ నాతరి మల్లమ్మ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా లక్ష్మీనారాయణ నియామకం

దమ్మపేటకు చెందిన మాజీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మాడా లక్ష్మీనారాయణను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ విభాగం వైస్ చైర్మన్‌గా నియమించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్య వర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం, అసోసియేటెడ్ కార్యవర్గ సభ్యులు ధారా మల్లికార్జునరావు లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

తనపై ఉంచిన నమ్మకానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ కు మాడా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి, ఆర్యవైశ్యుల సంక్షేమం, రాజకీయంగా సమాజానికి మరింత గుర్తింపు తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ నాయకులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని మాడా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ



సభ్యులు దార మల్లికార్జున రావు ను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం శాలువాతో సత్కరించారు పలువురు హర్షం వ్యక్తం చేసినారు.

# కల్లూరు మున్సిపాలిటీ లో 15కోట్ల తో అభివృద్ధి పనులు

కల్లూరు, జులై 03(విజన్ అంధ్ర) పట్టణంలోని 11వ వార్డు నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక కృషితో నూతన మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగా శుక్రవారం 11వ వార్డు నందు నూతన సి సి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, అధికారులు పట్టణ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, సీతక్క, కోదండ రెడ్డిలకు పాలాభిషేకం చేసిన పోడు రైతులు

**అడవికి అసలైన యజమానులు ఆదివాసీలే పేర్కొన్న ..**

**నర్సింహా మూర్తి నాగరాజు**

**-ఏ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం**

వెంకటాపురం జూలై 03( విజన్ ఆంధ్ర) : జల్ జంగిల్ జమిన్ నినాదం తో ఆదివాసీలు శతబ్దాలు గా పోరాటాలు చేస్తే అడవి పైన ఆదివాసీలకు లభించాయి అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు లు తెలియజేశారు. అడవికి యజమానులు ఆదివాసీలే అని వారు పేర్కొన్నారు. యజమాని హక్కులు గుర్తించడం లో భారత ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో పోడు భూములను భూ భారతి పోర్టల్ లో చేర్చాలని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసినట్టు వారు తెలిపారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ములుగు జిల్లా మంత్రి దనసరి సీతక్క ప్రత్యేక చొరవతో భూ భారతి పోర్టల్ లో పోడు భూములకు చోటు దక్కిందని నర్సింహా మూర్తి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. వెంకటాపురం వాజేడు మండలాల ఆదివాసీ పోడు రైతులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చిత్ర పటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్ధిలాలి అని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీతక్క, కోదండ రెడ్డి లకు రైతులు జేజేలు పలికారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికి పోడు భూములను డిజిటలైజేషన్(క్రమంబద్దికరణ ) చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో వ్యవహరించినట్టు తెలిపారు. కోదండ రెడ్డి ఆదివాసీల పట్ల అంకిత భావంతో ఉన్నారని అన్నారు. మంత్రి సీతక్క కోదండ రెడ్డి చొరవతో పాలెం వాగు ప్రాజెక్ట్ కాలువకు పది కిలోమీటర్లు వరకు రైతులకు త్రి పేస్ కరెంట్ లైన్ వేపించారని, ఆదివాసీ రైతులకు వ్యవసాయ బోర్లు వేపించినట్టు వివరించారు. పోడు భూములను భూ భారతి చేర్చక పోవడం వల్ల పట్టాలు ఉన్నప్పటికీ పోడు భూములు లాక్కోవడం, అక్రమ కేసులు పెట్టడం జరిగేది అనన్నారు. పట్టా భూముల్లో వ్యవసాయ బోర్లు కరెంట్ లైన్ వేయాలన్న అటవీ శాఖ అధికారులు అడ్డుకునే వారు అని, బ్యాంకు రుణాలు కూడా ఇచ్చే వారు కాదన్నారు. ప్రభుత్వం పోడు భూములను భూ భారతి పోర్టలో చేర్చడం వల్ల బ్యాంకు రుణాలు, వ్యవసాయ బోర్లు కరెంట్ లైన్ ఏర్పాటు చేసుకునే వెసులు బాటు కలిగిందన్నారు. భూ భారతి పోర్టల్ లో పోడు భూములను చేర్చడం వల్ల పోడు భూముల పై సంపూర్ణ హక్కులు ఆదివాసులకు లభించాయన్నారు. ఐదో షెడ్యూల్ పరిపాలన కొనసాగించాలని, ఎల్ టి ఆర్, పెసా, అటవీహక్కుల గుర్తింపు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నర్సింహా మూర్తి నాగరాజు కోరినారు. సాగులో ఉన్న పోడు, రెవిన్యూ భూములకు పట్టాలు మంజురు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కుంజ మహేష్,మొడెం నాగరాజు,ఉప సర్పంచ్ కంతి శంకర్, పద్మ, కంతి విజయ్, పాయం బాబు,వాజేడు వెంకటాపురం పోడు రైతులు పాల్గొన్నారు..

# ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## ఆవుల రాజిరెడ్డి - ఎస్ ఐ ఆర్ మండల సమీక్ష సమావేశంలో సూచనలు..

## - లబ్ధిదారులకు రూ.4.91 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెదక్ జిల్లా వెల్దుర్తి జులై 3 (విజన్ ఆంధ్ర) : వెల్దుర్తి, జూలై 3: వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ మండల సమీక్ష సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. మండల బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్ ఆర్ ఐ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు సమర్థవంతంగా పనిచేసేలా బీఎల్ఏ ఇన్‌చార్జులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, ఎలాంటి అర్హులైన ఓటరు పేరు తొలగిపోకుండా బి ఎల్ ఏ ల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి, ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పిలుపునిచ్చారు.అనంతరం పార్టీ బలోపేతం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, సంక్షేమ పథకాల అమలు, రాబోయే కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 చెక్కులను రూ.4.91 లక్షల విలువతో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం షంషీరెడ్డిపల్లి తండాలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నర్సాపూర్ పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్‌లో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

- హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

గండిపేట, జూలై 03(విజన్ ఆంధ్ర): బండ్లగూడ జాగీర్‌లో శ్రీ వానదేవత సహిత కాటంరాజు స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. బండ్లగూడ జాగీర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, వాటిని భావితరాలకు అందించడంలో బండ్లగూడ జాగీర్ గౌడ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శ్రీ కాటంరాజు, వానదేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. గౌడ సామాజిక వర్గ అభివృద్ధికి, సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# జేవీఆర్ ఓసీలో 12 టన్నుల ఎస్కార్ట్ క్రేన్ ప్రారంభం"

సత్తుపల్లి జూలై 3 ( విజన ఆంధ్ర) సింగరేణి సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓసీలో రూ. 22.69 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 12 టన్నుల సామర్థ్యమున్న ఎస్కార్ట్ క్రేన్‌ను ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. జేవీఆర్ ఓసీ లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవీ) సెక్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన క్రేన్‌ను ప్రారంభించి, గనుల నిర్వహణలో ఆధునిక యంత్రాల వినియోగం పనితీరును మరింత సమర్థవంతంగా మారుస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో: జేవీఆర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఎస్‌వో టు జీఎం బొల్లం శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, ఎస్‌వోఎం బి. రాజేశ్వరరావు, మేనేజర్ (ఆపరేషన్స్) జి. కళ్యాణ్ రామ్, సేఫ్టీ ఆఫీసర్ ఎస్. గోవింద్, ఎస్ఈ (ఈఅండ్ఎం) ముక్కా శ్రీను, డివిజనల్ ఇంజనీర్ (ఈఅండ్ఎం) పి. గోపి, కాలరీ ఇంజనీర్ జగదీశ్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సుధాకర్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు, సంక్షేమ అధికారులు దారా కావ్య, కె. శ్రీనివాస్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.
ߡ03/07, 6:41?జూఎరి మీృష్ట్రవంష్ట్ర వాఅతీ: ఆర్మూర్ . రేంజ్ .ఆఫీసర్. గా బి అరుణ్ కుమార్. బాధ్యతలు... ఆర్మూర్ జులై 3 (విజన్ ఆంధ్ర) ఆర్మూర్. పట్టణానికి అటవీశాఖ రేంజ్ ఆఫీసర్.గ బాధ్యతలు చేపట్టిన బి అరుణ్ కుమార్ గతంలో 18 నెలలుగా డై రేంజ్ ఆఫీ సర్ గ జగిత్యాల జిల్లాలో ని మెట్టుపల్లి లో విధులు నిర్వహించి పదోన్నతి పై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్.గ ఆర్మూర్ రావడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన ఆర్మూర్ నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బాధ్యత చేపట్టినవి అరుణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణంలో ఉంది కాబట్టి దానికి సంబంధించిన కాలి స్థలంలో లక్ష మొక్కలు నాటి పర్యాటకా ప్రదేశంగా తీర్చాలి గుట్ట ప్రాంతాన్ని మొక్కలు పెంచి అడవిల తయారుచేసి అందరికీ ఆహ్లాదంగా అందించాలని ప్రతి మొక్క బ్రతికేలా పర్యవేక్షణ ఉండాలి దానికి ప్రత్యేకంగా ఒక అటవీ అధికారికి బాధ్యతలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది .

# పీఆర్‌పీ, పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలి

సత్తుపల్లి,జూలై 3 (విజన్ ఆంధ్ర) సింగరేణి అధికారులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీని వెంటనే విడుదల చేయడంతో పాటు పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియా జీఎం కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఐదో రోజు దీక్షలో అడిషనల్ మేనేజర్ గోపి కిషోర్, డిప్యూటీ మేనేజర్ నూకరాజు, సీనియర్ ఇంజనీర్ (సివిల్) రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, వారి న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీని తక్షణమే చెల్లించి, అర్హులైన అధికారులందరికీ పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని విరమించే ప్రసక్తే లేదని, యాజమాన్యం స్పందించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షలకు సత్తుపల్లి ఏరియాకు చెందిన పలువురు అధికారులు, అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు సంఘీభావం ప్రకటించారు.

# అయ్యప్ప ధర్మ ప్రచారానికి కొత్త ఊపు !!

- గోదావరిఖని బ్రాంచ్-1 కమిటీ ఏర్పాటు
- అధ్యక్షుడిగా డా. రవికుమార్ నాగండ్ల
- 'క్రమశిక్షణ--సేవ--భక్తి'తో ముందుకంటూ ప్రకటన



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 3 (విజన్ ఆంధ్ర): "తత్వమసి" అనే మహావాక్యాన్ని ఆచరణలో నిలబెడుతూ, సేవనే పరమధర్మంగా భావించే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) పెద్దపల్లి జిల్లాలో తన సేవా విస్తరణకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్ర వాలంటీర్స్ కమాండెంట్ జనగామ తిరుపతి అధ్యక్షతన గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో గోదావరిఖని బ్రాంచ్-1 కమిటీని ఘనంగా ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా డా. రవికుమార్ నాగండ్ల బాధ్యతలు స్వీకరించగా, గౌరవాధ్యక్షుడిగా వంగల భాస్కర్ రెడ్డి, కార్యదర్శిగా ఆర్.ఎస్. మూర్తి, కోశాధికారిగా రావికంటి శ్రీకాంత్‌తో పాటు ఇతర సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా డా. రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ, గురుస్వాముల ఆశీస్సులు, స్వామి అయ్యప్ప అనుగ్రహంతో తనపై అప్పగించిన బాధ్యతలను "క్రమశిక్షణ--సేవ--భక్తి" అనే మూడు సూత్రాలతో నిర్వర్తిస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో అయ్యప్ప తత్వాన్ని విస్తరించడం, యువతలో సనాతన ధర్మంపై అవగాహన పెంచడం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలవడం కమిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అయ్యప్ప భక్తులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మికతతో పాటు మానవసేవను మరింత విస్తరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇటీవల బాసరలో జరిగిన రాష్ట్ర సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు పెద్దపల్లి జిల్లాలో అన్ని మండలాలు, ప్రధాన పట్టణాల్లో బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి ఆశీస్సులు అందించారు. చివరగా "రండి... అయ్యప్ప సేవలో పునీతులవుదాం" అనే సందేశంతో ప్రతి భక్తుడు సేవా కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

# బిచ్చిరెడ్డి పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళ్ళు

పరిగి, జూలై 03(విజన్ ఆంధ్ర ): వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పోలీస్ బిచ్చిరెడ్డి(79) గత రాత్రి మరణించాడు. శుక్రవారం మరణ వార్త తెలుసుకొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అయన పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు జిల్లా డీటీడీఓ కమలాకర్ రెడ్డి, టీచర్ కరుణాకర్ రెడ్డి లను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విరితోపాటు మాజీ సర్పంచ్ కే.రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, నాయకులు లక్ష్మయ్య, రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంతోష్, తహసీల్దార్ కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కుబీర్ రోడ్ల దుస్థితిపై తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్ భిక్షాటన



కుబీర్ :జూలై 03:విజన్ ఆంధ్ర. ఈరోజు కుబీర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి వివిధ గ్రామాలు మాలేగాం. సోనారి. కుష్టి వర్ని. అంతర్నీ. వాయి లింగి. పార్డి దీ.చాత. హల్దా.రంగశివుని తాండ. సాంగ్వి. డోర్న గ్రామం. సిరిపెల్లి గ్రామం. సిరిపెల్లి ఫాఖిర్ నాయక్ తండా. కుబీర్ నుండి వెళ్లే రోడ్లు గుంతలు మాయం కావడంతో తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్ గతంలో అనేక సార్లు అధికారులకు రాజకీయ నాయకులకు ఆఫీసర్లకు వినతి పత్రాలు అందించిన ఫలితం లేకపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర నిధులు లేకపోవడం వల్ల రోడ్లు వేయలేకపోతున్నామని పలువురు రాజకీయ నాయకుడు తెలుపగా. అందుకుగాను నిరసన కార్యక్రమం గా కుబీర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయంలో.. మార్కెట్ లో ఉన్న దుకాణాల్లో. రోడ్డుపైన భిక్షాటన చేయడం జరిగింది. భిక్షాటన చెయ్యగా వచ్చిన డబ్బులను తాసిల్దార్ ఆఫీస్ కు వెళ్లి ఆ డబ్బులను ప్రభుత్వానికి చేరవేయాలని కోరడం జరిగింది. తాసిల్దార్ గారు వినతి పత్రాన్ని తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమయించడం జరిగింది. వెంబడే కేంద్ర ఉన్నటువంటి రోడ్లను మరుమత్తు చేసి ఇక్కడ ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కుబీర్ మండల కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు. విద్యార్థులకు. వికలాంగులకు వృద్ధులకు. గుంతల మాయమైన రోడ్డు నుంచి విముక్తి కలిగించాలని ఈ రోడ్ల పైన యాక్సిడెంట్లు కాకుండా కాపాడాలని. ఒకవేళ ఆక్సిడెంట్ లో చనిపోతే కోటి రూపాయల నష్టపరిహారం యాక్సిడెంట్ అయితే 50 లక్షలు ప్రభుత్వాన్ని భరించాలని కొత్తూరు శంకర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా (ఎం ఎస్ ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడేకర్ మహేశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# జీవో-17 రద్దుకు బీఆర్ఎస్ ధర్నా!!



**- గురుకుల విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది**
**- స్థానిక కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగుతోంది**
**- చేనేత కార్మికులకు న్యాయం చేయాలి**
**- టిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 3 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో-17 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు, నోట్‌బుక్స్ వంటి కనీస అవసరాలు కూడా అందకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. జీవో-17 అమలుతో రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లు, చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతుండగా, తెలంగాణ సంపద ఇతర రాష్ట్రాలకు తరలిపోతోందని అన్నారు. చేనేత కార్మికులకు దక్కాల్సిన పనులను గుజరాత్‌కు చెందిన కంపెనీలకు అప్పగించడం వెనుక భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. గురుకులాల్లో జరుగుతున్న అక్రమాలపై పోరాడుతున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రతను రాజకీయ కక్షతో తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, హైకోర్టు ఆదేశాలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యార్థులకు అందించే ట్రంక్ పెట్టెల కాంట్రాక్టును డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి అప్పగించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని విమర్శిస్తూ వెంటనే జీవో-17ను రద్దు చేసి స్థానిక కాంట్రాక్టర్లు, చేనేత కార్మికులకు న్యాయం చేయాలని, గురుకుల విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నాలో పాల్గొన్న దాసరి ఉషతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీరం రవి, బండ నిఖిల్, రాహుల్, అజీమ్, కన్నం శ్రావణ్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం!!



**- రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**
**- వ్యాపారాభివృద్ధికి పూర్తి సహకారం హామీ**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జులై 3 (విజన్ ఆంధ్ర) : గోదావరిఖని చౌరస్తాలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం నిర్వహించిన ఆయన అనంతరం కాంప్లెక్స్‌లోని వివిధ దుకాణాలను సందర్శించి వ్యాపారులతో ముచ్చటించారు. కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించిన యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో వాణిజ్య రంగం వేగంగా అభివృద్ధి చెందుతుండటం శుభపరిణామమన్నారు. కొత్త షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యాపార సముదాయాలు స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచుతాయని తెలిపారు. వ్యాపారులు నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రామగుండం నియోజకవర్గంలో వ్యాపార, వాణిజ్య రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన పూర్తి సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఆధునిక వ్యాపార కేంద్రాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొని నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.



## పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

కేటి దొడ్డి జూలై 03 (విజన్ ఆంధ్ర బ్యూరో) : గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం పరిధిలో రంగాపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల నందు కాంపౌండ్ వాల్ ప్రహరీ గోడ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే కి సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కాంపౌండ్ వాల్ త్వరగానే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకుల పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ రాజా రెడ్డి, సర్పంచులు జయన్న, పవన్ కుమార్ రెడ్డి, నాయకులు ఉరుకుందు, యుగేందర్ గౌడ్ , లక్ష్మీరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ మండలంలో సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతోనే ఆలయ పునఃనిర్మాణం

**- ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి**
**- హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**


షాబాద్,జూలై 03 (విజన్ ఆంధ్ర) షాబాద్ మండలంలోని సీతారాం పూర్ గ్రామంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన పునఃనిర్మాణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఆయన ఆశీస్సులతోనే ఆలయ పునఃనిర్మాణం జరుగుతుందని అన్నారు.ఆలయ పునఃనిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**-- విద్యాశాఖ అధికారి జి కొమురయ్య**

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 03, (విజన్ ఆంధ్ర) : ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మండల విద్యాశాఖ అధికారి జి కొమురయ్య అన్నారు. శుక్రవారం మండల, మున్సిపాలిటీ పరిధి శివునిపల్లిలో శ్రీచైతన్య, ఇప్పగూడెంలోని సెయింట్ జాన్ కేరళ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని రకాల ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే నడుచుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి పాఠశాల అవరణలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, టైలు, బెల్టులు ఇతరత్రా వస్తువులను విక్రయించకూడదని తెలిపారు. నిబంధనల ప్రకారమే ఫీజులను వసూలు చేయాలని సూచించారు. అర్హత గల ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలని అన్నారు. పాఠశాలలకు సంబంధించిన బస్సు, ఆటోలు ఆర్టీవో నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది గిరి, రమేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ మెకానిక్ డే వేడుకలు

పెబ్బేరు, జులై 3 ( విజన్ ఆంధ్ర ):పెబ్బేరు లోని శ్రీ సాయిబాబా మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో వరల్డ్ మెకానిక్ డే సందర్భంగా మెకానిక్ జెండా ను మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఆవిష్కరించారు. పెబ్బేరు పట్టణంలో శ్రీ సాయిబాబా మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో వరల్డ్ మెకానిక్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేట్ కట్ చెసి స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీనివాస్ గౌడ్ అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి, కేక్? కట్? చేయగా మెకానిక్ లు సంబరాలు చేసుకున్నారు. మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మెకానిక్‌ల పాత్ర ఎంతో కీలకమైందని, వాహనాల నిర్వహణ, రవాణా వ్యవస్థ సజావుగా కొనసాగడంలో వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు. మెకానిక్‌లు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం యూనియన్ సభ్యులు వరల్డ్ మెకానిక్ డే సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని, మెకానిక్‌ల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేష్ సాగర్, రణధీర్ రెడ్డి, యూనియన్ నాయకులు, మెకానిక్‌లు భాస్కర్, బండమీది నరసింహ, ఎండి. ఉస్మాన్, ఎండి. బురాన్, విశ్వనాథ్ రెడ్డి, ఎండి. మోయిన్, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జులై 03 శుక్రవారం : నాగర్ కర్నూల్ జిల్లాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ (ఐపీఎస్ ) తెలిపారు.

బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దర్శనం కార్యక్రమం సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి ఉరుకొండ మండలం మాచర్ల పీవీ పంక్షన్ హాలులో డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్(ఖాా) పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..4 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉరుకొండ శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి వస్తున్న సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరిగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ పోలీసు అధికారులను హెచ్చరించారు.మొత్తం బందోబస్తును 06 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు.

ఎస్పీలు -01

అడిషనల్ ఎస్పీలు-01 డీఎస్పీలు-06

సిఐలు -21

ఎస్సైలు -90

ఏఎస్సైలు,

హెడ్ కానిస్టేబుల్స్ - 133 కానిస్టేబుల్స్/ మహిళ హోంగార్డు-239, స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 490 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ కార్యక్రమమని, భద్రతా నిర్వహణలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. డ్యూటీ సమయంలో సెల్‌ఫోన్లు చూస్తూ, ఇతర వ్యక్తిగత పనుల్లో నిమగ్నమవుతూ విధులను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పాయింట్ వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండి, పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా పరిస్థితులను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. భద్రతా విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణ, సమయపాలన, అప్రమత్తత అత్యంత కీలకమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూనే భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు. ప్రతి అధికారి, సిబ్బంది తమ బాధ్యతను గుర్తించి ఒక బృందంగా సమన్వయంతో పనిచేస్తేనే కార్యక్రమం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. డ్యూటీ సమయంలో నిర్లక్ష్యం, క్రమశిక్షణా లోపం, బాధ్యతారాహిత్య ప్రవర్తన లేదా ఆదేశాలను ఉల్లంఘించినట్లు గుర్తించిన అధికారులపై, సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అదనపు ఎస్పీవెంకటేశ్వర్లు, కల్వకుర్తి డిఎస్పీ వెంకట్ రెడ్డి, కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఉరుకొండ ఎస్సై రమాదేవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్నలకు డిఏపిని ఖరీఫ్ సీజన్ కు అందుబాటులో ఉంచాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు డిమాండ్**

కోడేరు (విజన్ ఆంధ్ర) జులై 03 ఖరీఫ్ సీజన్లో రైతులకు డిఏపి రసాయన ఎరువును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వి పర్వతాలు డిమాండ్ చేశారు.

కోడేరు మండల కేంద్రంలో శుక్రవారం కాకం వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం కోడేరు మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డి ఏ పి కొరతను రైతులు తీవ్రంగా ఎదుర్కొంటున్నారని రైతులకు అవసరమైన డిఏపిని అందుబాటులో ఉంచడానికి అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతులకు వ్యతిరేకమైన విత్తన బిల్లును కేంద్ర ప్రభుత్వం రైతులపై మోపి రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం చర్యలను ప్రజలు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో ఉపయోగంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో విభజి రామ్జి చట్టాన్ని తెచ్చి ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు దూరం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం చేసిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నరసింహతో పాటు మండల కార్యదర్శి రవి ,మండల కమిటీ సభ్యులు యాలాల రవి, శివశంకర వరప్రసాద్, గ్రామ శాఖ కార్యదర్శి చంద్రశేఖర్, ఎత్తం గ్రామ నాయకులు బోలెమోను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జమ్ములమ్మ హుండీ ఆదాయం రూ.20,29,500

గద్వాల జూలై 03 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ కేంద్రంలోని జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ మరియు పరశురామ స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు నిర్వహించారు. తేది:03-07-2026 శుక్రవారం రోజున దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి,ఆలయ కార్యనిర్వాహణాధికారి.ఆర్. పురేందర్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ , సిబ్బంది గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం యందు 3 నెలలకు (100 రోజులు ) గాను మొత్తం హుండీ ఆదాయం రూ.20,29,500 /- అక్షరాల ఇరభై లక్షల ఇరభై తొమ్మిది వేల అయిదు వందల రూపాయలు ఆదాయం వచ్చినదని ఇట్టి హుండీ లెక్కింపు యందు వెండి, బంగారం ఏమియు రాలేదని ఆలయ కార్యనిర్వాహణాధికారి పురంధర్ కుమార్ తెలియజేశారు.

# అసంపూర్తిగా ఉన్న కోడేరు కేజీబీవీ పాఠశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

**- ఖాళీగా ఉన్న ఎఎన్ఎం పోస్టును భర్తీ చేయాలి**

**- విద్యార్థులకు సరిపడా వాష్రూమ్ లు ,టాయిలెట్స్ నిర్మించాలి**

**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్.**

కోడేరు (విజన్ ఆంధ్ర) జులై 03 : మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో మొత్తం 270 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుంటున్నారు కానీ వీళ్ళకు సరిపడా రూములు లేక చదువుకోడానికి,తినడానికి,పండుకోవడానికి ఒకే రూములో ఉండడం వలన విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని వారన్నారు, విద్యార్థులకు టాయిలెట్స్ మరుగుదొడ్లు సరిపడకా మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు అదేవిధంగా విద్యార్థులకు ప్రతిరోజు హెల్త్ చెకప్ చేయడానికి ఏఎన్ఎం లేకపోవడంతో విద్యార్థుల భద్రత వాళ్ళ క్లాస్ టీచర్లకు ఇవ్వడంతో అదనపు పని భారం పడుతుందన్నారు. కావున తక్షణమే ఎఎన్ఎం ని నియమించి విద్యార్థులకు ఆరోగ్య భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యపై అధికారులు,నాయకులు వెంటనే చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.తారాసింగ్, వి.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ.డికె. అరుణమ్మ

అలంపూర్ జూలై 03 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపూర్ పట్టణంలోని ఐదవ శక్తిపీఠం శ్రీ జోగులాంబ అమ్మవారిని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె.అరుణమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా డికె.అరుణమ్మ కి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించారు.

అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని దర్శించుకున్నా డికె.అరుణమ్మ కి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఈ సందర్భంగా డికె. అరుణమ్మ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు దేశ ప్రజలందరి పై ఉండాలని, ముఖ్యంగా రైతు సోదరులపై ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, రాజగోపాల్, బిజెపి నాయకులు కృష్ణం రాజు ,నాగేశ్వర్ రెడ్డి,రఘు గౌడ్, శరత్ ,నాగ మల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.

# నాటి క్షేత్రస్థాయి అధికారుల రికార్డు తప్పిదమే నేడు చౌడూరు ప్రజలకు శాపం

- చౌడూరు శివారులో క్రషర్ వల్ల ప్రజలు, రైతన్నలకు అవస్థలు
- పంచాయితీ నోటీసులను బేఖాతరు చేస్తున్న యజమాన్యం
- దుమ్ము,ధూళితో ఊపిరి ఆడటం లేదు - పిల్లలకు ఆస్తమా ముప్పు
- బోర్లు ఎండిపోయి పంటలు బూడిద - భూగర్భ జలాలపై దెబ్బ
- పీసీబీ అనుమతి లేకుండానే యంత్రాల హోరు - నిబంధనల ఉల్లంఘన

జడ్చర్ల / నవాబుపేట / జూలై 03,(విజన్ ఆంధ్ర) : వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిని సర్వనాశన చేస్తున్నారు ఆ క్రషర్ యజమానులు. నవాబుపేట మండల పరిధిలోని చౌడూరు గ్రామ శివారులో ఏర్పాటైన క్రషర్ వల్ల స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు మైనింగ్ అనుమతులు పొందే సమయంలో ప్రాథమిక క్షేత్రస్థాయి పరిశీలన, ఎన్ఓసి రికార్డు నమోదులో అప్పటి రెవెన్యూ అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వడమే ఇవాళ శాపంగా మారింది. మైనింగ్ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి రిపోర్టు ఆధారంగానే అనుమతులు మంజూరవుతాయి. కానీ చౌడూరు క్రషర్ ఏర్పాటులో అధికారులు క్షేత్రస్థాయిలో లేని రైతుల వివరాలు, జనావాసాలు లేవు, నీటి వనరులు లేవు, వ్యవసాయ పొలాలు లేవంటూ రికార్డు ఎక్కించారు. ఫలితంగా నేడు గ్రామ శివారులోని పొలాలు, బోర్లు, నివాసాలు దుమ్ము, శబ్ద కాలుష్యంతో అతలాకుతలమవుతున్నాయి.

క్రషర్ నుంచి వచ్చే దట్టమైన ధూళి వల్ల ఊపిరితిత్తుల సమస్యలు, కళ్ల మంటలు పెరిగాయని గ్రామస్తులు వాపోతున్నారు. భారీ పేలుళ్లు, యంత్రాల శబ్దంతో పశువులు, పక్షులు అల్లాడుతున్నాయి. నిరంతర వాహన రాకపోకలతో రోడ్లు ధ్వంసమై రైతులు పొలాలకు వెళ్లలేని పరిస్థితి. బోర్లు ఎండిపోయి వ్యవసాయం గాల్లో కలిసిపోతోందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఇప్పటికే మూడు సార్లు నోటీసులు ఇచ్చినా క్రషర్ యజమాన్యం బేఖాతరు చేస్తోంది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి లేఖ ప్రకారం క్రషర్ ప్రస్తుతం నిలిపివేసి, పీసీబీ నుంచి చెల్లుబాటు అయ్యే సిఎఫ్ఓ అనుమతి వచ్చాకే నడపాల్సి ఉంది. కానీ యంత్రాలు నిరంతరం పనిచేస్తుండటంతో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయి రిపోర్టులోని తప్పులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన క్రషర్‌ను వెంటనే మూసివేయాలని, బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ లో భాగంగా హెచ్ డి పి ఎస్ (ఐ సి ఎం) విత్తనాలు పంపిణీ

అచ్చంపేట జూలై 3 (విజన్ ఆంధ్ర) : మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కిసాన్ కాంతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన బల్మూర్ రైతు వేదికలో హెచ్డి పిఎస్ మరియు ఐసిఎం విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కావేటి నరేష్ మాట్లాడుతూ పత్తిలో అధిక సాంద్రత పద్ధతి ద్వారా క్లోజర్ స్పెసిక్ లో సాగు చేయడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు రైతులు వ్యవసాయ శాఖ సూచించిన శాస్త్రీయ సాగు విధానాలు సమతుల్య ఎరువుల వినియోగం సమగ్ర పీడపీడల యజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని ఈవో సూచించారు విత్తనాలు పొందిన రైతులు తప్పనిసరిగా అధిక సాంద్రత పద్ధతిలో మాత్రమే ప్రతి సాగు చేయాలని ఆయన తెలిపారు ఇతర పద్ధతిలో సాగు చేసినట్లు పూర్తిచినట్టయితే సంబంధిత నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాల కింద అందించే ప్రయోజనాలు నిలిపివేయ బడతాయని ఏవో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు వర్రియా శ్రీనివాసులు బల్మూర్ సర్పంచ్ కూరాకుల శిరీష మండల రైతు నాయకులు ఖదీర్ వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్ శివానంద్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.6 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

బిజినెపల్లి రిపోర్టర్ విజన్ ఆంధ్ర జూలై 03 శుక్రవారం : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వెల్గొండ గ్రామానికి చెందిన డి. రామ్ రెడ్డి వినికిడి సమస్యతో బాధపడుతూ కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డిని కలిసి తమ పరిస్థితిని వివరించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఫ్) ద్వారా రూ. 6,00,000 (ఆరు లక్షలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎూజ) మంజూరు చేయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రి, కోఠిలో కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...డి.రామ్ రెడ్డి విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకుని త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే చొరవతో రూ.6 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు కావడంతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ హాస్టల్‌లో ఆరోగ్య శిబిరం...

- విద్యార్థినులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించిన డాక్టర్ వేణు...

పినపాక,జూలై03(విజన్ఆంధ్ర):పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి కేజీబీవీ హాస్టల్‌లో శుక్రవారం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు సరిగ్గా కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై జానంపేట మెడికల్ ఆఫీసర్ డా. వేణు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సరైన హ్యాండ్‌వాష్ విధానాన్ని ప్రదర్శన ద్వారా వివరించారు. అనంతరం హాస్టల్‌లోని వంటగది, భోజనశాల, స్టోర్‌రూమ్, మరుగుదొడ్లు, వసతి గదులను పరిశీలించి పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమాన్ని జానంపేట పీహెచ్‌సీ మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## కేజీబీవీ బాలికలు నీట్, ఎంసెట్‌లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి

మహబూబ్‌నగర్, అర్బన్ జూలై 3 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ, నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల జీవితాలను మార్చే విద్యా కేంద్రాలుగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) నిలుస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థిని నీట్, ఎంసెట్, జేఈఈ వంటి ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లుగా ఎదగాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అర్బన్ కేజీబీవీలో విద్యార్థినుల సంక్షేమం, వసతి సౌకర్యాల మెరుగుదల కోసం ఎస్‌వీఎస్ ఆసుపత్రి సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా సుమారు రూ. 1 లక్ష విలువైన ఆధునిక పరికరాలను అందజేసింది. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ ఎం. సోమిరెడ్డితో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి, జీసీడీవో అస్రఖాద్రి పాల్గొని కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మకు పరికరాలను అందించారు.

విద్యార్థినుల వినియోగం కోసం 25 లీటర్ల సామర్థ్యం గల మూడు వేడి నీటి గీజర్లు, 15 కిలోల సామర్థ్యం కలిగిన ఆధునిక రోటీ తయారీ యంత్రం, 16 కిలోల స్టీల్ కుక్కర్, 20 లీటర్ల సామర్థ్యం గల ఎనిమిది చల్లని నీటి నిల్వ బాటిళ్లను అందజేశారు. వీటి ద్వారా విద్యార్థినులకు మరింత మెరుగైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కేజీబీవీల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, పోషకాహారం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విద్య, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, కెరీర్ మార్గదర్శకం వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

విద్యార్థినులు కేవలం వార్షిక పరీక్షలకే పరిమితం కాకుండా నీట్, ఎంసెట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలపై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతిరోజూ క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు తమ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

బాలికల విద్యే కుటుంబాభివృద్ధికి, సమాజ ప్రగతికి పునాదని పేర్కొన్న ఆయన, ఒక బాలిక ఉన్నత విద్యను అభ్యసిస్తే ఒక కుటుంబంతో పాటు భావితరాల భవిష్యత్తు కూడా మారుతుందని చెప్పారు. అందుకే ప్రభుత్వం బాలికల విద్యకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలకు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరిస్తున్న ఎస్‌వీఎస్ సంస్థ సేవలను ఆర్జేడీ ప్రత్యేకంగా అభినందించారు. ఇతర సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమయపాలనను అలవర్చుకోవాలని సూచించారు. కేజీబీవీల్లో అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కేజీబీవీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన పరికరాల అందజేతకు సహకరించిన ఆర్జేడీ ఎం. సోమిరెడ్డిని అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం అధికారులు విద్యార్థినులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, వసతి సౌకర్యాలు, పోటీ పరీక్షల సన్నద్ధతపై ఆరా తీశారు. క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్‌వీఎస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

**- వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య**

**- మలికీజుగూడలో గ్రామపంచాయతీ ముందు ధర్నా**

ఇబ్రహీంపట్నం, జూలై 3 (విజన్ ఆంధ్ర ): వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం యాచారం మండలం మల్కీజ్ గూడ గ్రామంలో ఉపాధి హామీ చట్టంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వీబీజీ రామ్ జీ 2026 చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న 2005 చట్టాన్ని కొనసాగించాలని నిరసిస్తూ గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎర్రజెండా పోరాటం వలన వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం కోసం కేంద్ర బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇప్పటికే అనేక మార్పులు చేసిందన్నారు. బడ్జెట్ లో నిధులు తగ్గించిందన్నారు. రెండు ఫోటోలు తీసే విధానం తెచ్చిందన్నారు. వీబీ జీ రాం జీ 2026 చట్టం పేదల పొట్టకొట్టే కార్పొరేట్ శక్తుల బొజ్జ నింపే విధంగా ఉందని ఆరోపించారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటాలకు తల ఒగ్గి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో అమల్లోకి తెచ్చినదని, దీని ద్వారా వలసలు తగ్గాయని, గ్రామ యువతకు ఉపాధి దొరికిందని, పని కల్పించకుంటే కోర్టు ద్వారా నష్టపరిహారం అందించే అవకాశం ఉండేదని, గ్రామీణ ఉపాధి కూలీలకు పని దొరికేదని, ప్రతి సంవత్సరం ఈ చట్టానికి నిధులు తగ్గిస్తూ ప్రస్తుతం చట్టాన్ని ఎత్తివేసే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ పేరుతో పథకం తీసుకొచ్చి 60 శాతం కేంద్ర నిధులు 40శాతం రాష్ట్ర నిధులు కొనసాగించాలని 1వ తేదీ నుండే అమలుకు పూనుకున్నదని, గతంలో 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రం ఇచ్చేదని, 10 శాతం ఇవ్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడేదని, ఇప్పుడు 40 శాతం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ ఫలితంగా ఈ పథకాన్ని రద్దు చేసే ప్రమాదం ఉన్నదని, కాబట్టి వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్చడం మానుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రైతులను కూలీలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సత్తనారి, మహేందర్, రమేష్, మహేష్, చింటూ, కూలీలు రాములు, మల్లయ్య, నర్సిరెడ్డి, అలివేలు, కమలమ్మ, అనసూయ, విజయ, బాలమ్మ, జంగమ్మ, మల్లమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే

ఇబ్రహీంపట్నం, జూలై 3 (విజన్ ఆంధ్ర ):మంచాల మండలం కమిటీ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్పిటల్ ను పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ.....మంచాల మండలంలో ఉన్న జనానికి తగ్గట్టుగా హాస్పిటల్ 24 గంటలు అందుబాటులో లేకపోవడం ప్రజలు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి ఈ ప్రభుత్వ హాస్పిటల్ ని రోజు 24 గంటల్లో అందుబాటులో ఉండేటట్టు ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ గారిని కలిసి ఓపి, పరీక్షలు, మెడిసిన్ ఎట్లా ఏ విధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు, ఇక్కడ ఉన్నటువంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. పక్కనే ఉన్న ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో డాక్టర్స్ లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ రావుల జంగయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మార బుగ్గరాములు, రంగాపూర్ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ, మండల కమిటీ సభ్యులు పోచమని కృష్ణ, యాట జగన్, పులగల గోపాల్, పల్లాటి జగన్,ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, మండల పిఎన్ఎం కార్యదర్శి అనుపాటి గణేష్, సిపిఎం శాఖ కార్యదర్శిలు రంగాపూర్ అశోక్, చిత్తాపూర్ శరమేష్, తిప్పాయిగూడ సుధాకర్, మంచాల గడ్డం బాల్ రాజ్, తాళ్లపల్లి గూడా మల్లేష్, బక్కతట్ల ఐలయ్య, చీర కొమరయ్య, దూసరి సత్తయ్య, గ్యార గాలయ్య, ఏర్పుల అంజయ్య, నోముల డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఈరమళ్ళ శివ కుమార్, ఎర్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలి

**- డిప్యూటీ సీఈఓ జయచంద్ర రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జూలై 3 (విజన్ ఆంధ్ర ) : ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు అందజేయాలని డిప్యూటీ సీఈఓ జయచంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్ గూడ గ్రామంలో రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ జయచంద్ర రెడ్డి బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వోలు) చేపడుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ బీఎల్వోలతో ప్రత్యక్షంగా మాట్లాడి, ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో అందజేయాలని, పంపిణీ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఫారాల పంపిణీ వివరాలను యాప్‌లో వెంటనే నమోదు చేయాలని, అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని బీఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

**- మండల పార్టీ అధ్యక్షులు ఎస్.దిగంబర్ రావు**

**- మంత్రి దామోదర నర్సింహా సహకారంతో ఇల్లులేని పేదలకు ఇల్లు అందిస్తాం - సర్పంచ్ ఆనందం**



మెదక్ /రేగోడ్ జూలై 03(విజన్ ఆంధ్ర ): తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలల్లో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద రేగోడ్ మండలం టి.లింగంపల్లి గ్రామానికి చెందిన మఠం బేతమ్మ – నాగలింగం నూతన గృహాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాలతో రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.దిగంబర్ రావు, గ్రామ సర్పంచ్ ఆనందం చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు ప్రభుత్వాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దిగంబర్ రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలో ఇళ్ళు లేని నిరుపేదలకు అందరికీ మంత్రి సహకారంతో ఇళ్ళు నిర్మించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,వార్డు సభ్యులు కిష్టమ్మ, గ్రామ యూత్ అధ్యక్షుడు చంద్రయ్య,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ' సర్ ' కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**- ఓటర్ల నుంచి సేకరించిన వివరాలను యాప్ లో నమోదు చేయాలి**

**- ఎల్బీనగర్ లో ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

రంగారెడ్డి ప్రతినిధి, జూలై 3 (విజన్ ఆంధ్ర ) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా సేకరించిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో స్పష్టంగా, ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్.బి.నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ఇంటింటి ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎల్.బి.నగర్ జోనల్ అధికారి వికాస్ మహతో తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి ఎన్యూమరేషన్ కార్యక్రమం కొనసాగుతోందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయడంతోపాటు ఆ వివరాలను వెంటనే బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఓటర్లు పూర్తి చేసిన ఫారాలను సేకరించి, అందులో పొందుపరిచిన వివరాలను యాప్‌లో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.



ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు, నకిలీ నమోదులు లేదా అనర్హుల పేర్లు లేకుండా అత్యంత పారదర్శకంగా, విశ్వసనీయంగా ఓటరు జాబితాను రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న సర్వే విధానం, ఫారాల పంపిణీ, యాప్‌లో నమోదు ప్రక్రియ, పూర్తి చేసిన ఫారాల సేకరణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన ఆధార పత్రంగా ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, ప్రతి నమోదు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన ఓటర్ల పేర్లను సంబంధిత ఆధారాలతో తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఈపీఐసీ కార్డులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం, నివాసం మారిన వారి వివరాలను సక్రమంగా నవీకరించడం వంటి అంశాలను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడికి ఒకే ఓటరు గుర్తింపు కార్డు ఉండేలా చర్యలు చేపట్టి, ఖచ్చితమైన, తప్పులేని, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడమే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషిస్తున్నందున వారు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను నింపే సమయంలో ఓటర్లు సరైన వివరాలను అందించాలని, అవసరమైన పత్రాలను జతచేయాలని, అధికారులు కోరిన సమాచారాన్ని పూర్తిగా అందించడం ద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బీఎల్ఓ యాప్‌లో నమోదయ్యే ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలని, సాంకేతికపరమైన పొరపాట్లు, డేటా ఎంట్రీలో తప్పిదాలు, వివరాల లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి అధికారి, బీఎల్ఓ కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, ఎల్.బి.నగర్ మున్సిపల్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) పాల్గొన్నారు.